క్లుప్తంగా

వాహనాల తనిఖీ



ఉండి సెంటర్‌లో వాహనాలు తనిఖీ చేస్తున్న అధికారులు

ఉండి: ఎన్నికల విధుల్లో మండలాధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు.ముఖ్యంగా వాహనాల తనిఖీ కట్టుదిట్టంగా నిర్వహిస్తున్నారు.ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తూ ఎన్నికల కమీషన్ తమకు అప్పగించిన విధులను వారు నిర్వహిస్తున్నారు. ఎక్కడా నిర్లక్ష్యానికి తావులేకుండా వ్యవహరిస్తున్నారు.శుక్రవారం ఉండి సెంటర్‌లో ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు ఈవోపీఆర్‌డీ ఎం రామకృష్ణారెడ్డి, ఏఎస్సై ఆకురాతి సూర్యనారాయణ బృందం వాహనాలను తనిఖీ చేశారు. నిబంధనల మేరకు వాహనాలు తనిఖీ చేస్తున్నామని నిబంధనలు అతిక్రమించే వారిపై ఎన్నికల కమీషన్ ఆదేశించిన ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

క్రీడల ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు



విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న దృశ్యం

భీమవరం: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించడం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవచ్చునని భీమవరం ఆర్‌ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వీకేజే ప్రసూన అన్నారు. కళాశాల విద్యార్థులకు నెహ్రూ యువజన కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం బ్లాక్ లెవెల్ క్రీడాపోటీలు నిర్వహించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు వాలీబాల్, కబడ్డీ, 100 మీటర్ల పరుగు పందెం పోటీలు నిర్వహించి విజేతలకు ప్రశంసాపత్రాలు, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నెహ్రూయువకేంద్రం వలంటీర్ నక్కా దివ్యతేజ, కళాశాల పీడీ ఎస్‌డీవీ సత్యనారాయణ, పి అరవింద్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.

దుర్గామల్లేశ్వరుని సేవలో శేషుబాబు

పాలకొల్లు అర్బన్: పట్టణంలోని శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల కల్యాణోత్సవాల్లో భాగంగా శుక్రవారం తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యుడు మేకా శేషుబాబు–శశికళ దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. శేషుబాబు దంపతులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ట్రస్ట్ బోర్డు చైర్మన్ కావలి శ్రీనివాసరావు శేషుబాబు దంపతులకు అమ్మవారి శేషవస్త్రాలతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు.

దోషులను కఠినంగా శిక్షించాలి

పోడూరు: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌పై సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టిన వారిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని అంబేడ్కర్ సేన పాలకొల్లు నియోజకవర్గ ఉపాధ్యక్షుడు బళ్ల రాజశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేడంగిపాలెంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్ పై అనుచితమైన పోస్టులు పెట్టడం చాలా దుర్మార్గమైన, హేయమైన చర్య అని తీవ్రంగా ఖండించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని రాజశేఖర్ డిమాండ్ చేశారు.

నేడు పేరుపాలెం సౌత్‌లో ప్రజాశీర్వాద ఎన్నికల ప్రచారం

మొగల్తూరు: మండలంలోని పేరుపాలెం సౌత్ గ్రామంలో శనివారం ప్రజాశీర్వాద ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ కర్రి ఏసుబాబు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

నేడు వద్దిపర్రులో గుడాల గోపి ప్రచారం

పోడూరు: పాలకొల్లు నియోజవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు శనివారం ఉదయం వద్దిపర్రు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పితాని చిన్నా తెలిపారు. ఈ మేరకు శుక్రవారం చిన్నా ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రచారంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

పదో తరగతి పరీక్షలకు 53 మంది గైర్హాజరు

మొగల్తూరు: మండలంలోని పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా సాగుతున్నాయి. శుక్రవారం నిర్వహించిన లెక్కలు పరీక్షకు మండలంలోని ఆరు పరీక్షా కేంద్రాల ద్వారా 888 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 835 మంది విద్యార్థులు హాజరయ్యారు. 53 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని ఎంఈఓ శామ్యూల్ జాన్ తెలిపారు.

ఫ్యాన్ గుర్తుకే ఓటేయండి

- జగనన్నతో జీవన ప్రమాణాల మెరుగు
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



భీమవరం పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



భీమవరం పట్టణంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ నాయకులు

భీమవరం(ప్రకాశం చౌక్): సంక్షేమ పథకాలు అమలు చేసి, ప్రజల జీవన ప్రమాణాలు పెంచిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదరించాలని, ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్ కోరారు. భీమవరం పట్టణంలో మావుళ్లమ్మను దర్శించుకొని శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. వేలాదిగా తరలివచ్చిన నాయకులు కార్యకర్తలు, ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల, ఎమ్మెల్సీ కౌరు శ్రీనుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మావుళ్లమ్మ గుడి నుంచి పోలీసు బొమ్మ సెంటర్ మీదుగా, ఇండియన్ బ్యాంకు రోడ్డుకు చేరుకుని, వెంకటేశ్వరస్వామి దేవస్థానం, శివాలయం, మారుతి టాకీస్ వద్ద ఆంజనేయస్వామిగుడి, వినాయకుడిగుడి వరకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి మహిళలను, వృద్ధులను ఓట్లు అభ్యర్థించారు. అలాగే బస్సులు, ఆటోలు, కార్లల్లో బైక్‌లపై ప్రయాణిస్తున్న వారిని సైతం ఓట్లు అడిగారు. ఎమ్మెల్యేగా ఒక ఓటు తనకు, ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలకు మరొక ఓటు రెండు ఓట్లు వేయాలని ఓటర్లను ఆయన అభ్యర్థించారు. ఓట్లు అడుగుతున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌ను పట్టణ ప్రజలు ఏంతో అప్యాయతను, అభిమానాన్ని చూపించారు. ఎన్నికల ప్రచారం ప్రారంభించిన మొదటి రోజే నా కోసం వేలాదిగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి పక్షం ఒంటరిగా పోటీ చేస్తే ఆత్మహత్యే శరణ్యమని, జగన్‌ను ఎదుర్కోలేక చంద్రబాబు కుటమి గుంపులుగా వస్తుందన్నారు. మీకు మేలు జరిగితేనే ఓటు వేయాలని ప్రజలను ధైర్యంగా కోరుతున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే ప్రజల మద్దతు ఉందన్నారు. మరోసారి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్ రెడ్డిని, భీమవరంలో తనను ఎమ్మెల్యేగా, ఎంపీగా ఉమాబాలను గెలిపించడానికి పార్టీ నాయకులు కార్యకర్తలు కదం తొక్కారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల, ఎమ్మెల్సీ కౌరు శ్రీనివాస్, డీసీఎంఎస్ చైర్మన్ వేండ్ర వెంకటస్వామి, డాక్టర్ వేగిరాజు రామకృష్ణం రాజు, ఏఎంసి చైర్మన్ కొటిపల్లిబాబు, ఎంపీపీ నరసింహరాజు, జెడ్పీటీసీ కాండ్రేగుల నరసింహరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏఎస్‌రాజు, పట్టణ అధ్యక్షుడు తోట భోగయ్య, గ్రంధి రవితేజ, కామన నాగేశ్వరరావు, తిరుమాని ఏడుకొండలు, కోడే యుగంధర్, కొల్లిప్రసాద్, చినమిల్లి వెంకటరాయుడు, సాంబామూర్తి, కడలి ధర్మరావు, నాగరాజు శ్రీనివాసరాజు, గాదిరాజు రామరాజు, గూడూరి ఓంకార్, వీరవల్లి శ్రీనివాస్, కోళ్ల బాలకృష్ణ,నామన మహేష్, కొమటి రాంబాబు,తిరుమాని ధనుంజయ, మారోజు గణేష్, పాలవెల్లి మంగ, మంగతయారు, కానుబోయిన వెంకటరమణ, కరిమూల భాషా, ఎస్.కె అన్సారీ, అల్లూరి నాగవల్లి, చెన్నుచంటి, చెల్లబోయిన సూర్యప్రకాష్, పెన్నాడ శ్రీను, సీవి, మాదిరెడ్డి శ్రీనివాస్, కట్టారవి, చవ్వకుల సత్యనారాయణ, బొక్కాగోపి, గిరి, నియోజవర్గంలోని ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సంక్షేమ సారథిని ఆశీర్వదించాలి

సంక్షేమ సారథిని జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని గ్రంధి శ్రీనివాస్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 2004 నుంచి 2009 వరకు మొదటి సారి ఎమ్మెల్యేగా భీమవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పాలనలో రెండో సారి ఎమ్మెల్యేగా ఐదేళ్ల పాటు భీమవరం నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేశానని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి 2019 ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీను కూడా అమలు చేసి సంక్షేమ పాలన అందించారన్నారు. రెండేళ్ల పాటు కరోనా సమయంలో కూడా ఇచ్చిన మాట ప్రకారం ప్రజలకు సంక్షేమ పథకాలను అందజేసిన ఘనత దేశంలో మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. కులం, మతం, రాజకీయాలు చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా నవరత్న పథకాలను అందించడం జరిగిందన్నారు. భీమవరం నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు మరోసారి ఎమ్మెల్యేగా నన్ను ఆశీర్వదించాలని కోరారు.

భీమవరం మండల కమిటీ నియామకం



తిరుమాని ఏడుకొండలు

భీమవరం: వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు భీమవరం మండల కమిటీని పార్టీ కేంద్రం కార్యాలయం శుక్రవారం నియమించింది. అధ్యక్షుడిగా తిరుమాని ఏడుకొండలు, ఉపాధ్యక్షుడిగా అల్లూరి కృష్ణంరాజు, గుద్దటి రవి నియమితులయ్యారు. జనరల్ సెక్రటరీలుగా పెనుమాల నర్సింహస్వామి, పెచ్చెట్టి పవన్ కుమార్, రాట్నాల సత్యనారాయణ, సెక్రటరీలుగా తిరుమల విజయరాం, కొప్పర్తి సూర్యనారాయణ, బుంగా ప్రహ్లేదుడు, సానబోయిన బాపూజి, మైలాబత్తుల మోజేష్, ట్రెజరర్‌గా రేవు నర్సింహస్వామి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా మద్దా రాజారత్నం, తిరుమాని శ్రీను, బొమ్మిడి బాబు రాజేంద్ర ప్రసాద్, జల్లా ధర్మరావు, నాగిడి వెంకటేశ్వర్లు, గుద్దటి సత్యనారాయణ, రుద్రరాజు రామలింగరాజు, కుండల లక్ష్మణకుమార్, వర్దనపు రత్నంరాజు, పిడకల మోక్షానందం, చిల్లే మరియమ్మ, భూపతి కరుణరత్నం, బస్వాని స్వామి, తాళ్లూరి విలియం నియమితులయ్యారు.

కట్నం వేధింపులపై కేసు నమోదు

పాలకోడేరు : అదనపు కట్నం కోసం అత్తింటి వారు వేధిస్తున్నారంటూ వేండ్ర గ్రామానికి చెందిన మాగంటి పావనీ ప్రసన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు భర్త హరీష్ కుమార్, అతని తల్లి, అన్నలపై కేసు నమోదు చేసినట్టు పాలకోడేరు ఎస్ఐ నాళం శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. 2022లో తమ వివాహం జరిగిందని, ఆ సమయంలో అత్తింటివారి డిమాండ్ మేరకు కట్న కానుకలను తన తల్లిదండ్రులు ఇచ్చారని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. అయినా ఇంకా అదనపు కట్నం తీసుకు రావాలని తనను వేధిస్తున్నారని తెలిపింది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ చెప్పారు.

ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు



ఉండి జడ్పీ హైస్కూల్‌లో పరీక్షకు వెళుతున్న విద్యార్థులు

ఉండి: మండలంలో శుక్రవారం పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. పదో తరగతి లెక్కల పరీక్షకు 81 మంది గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు. మండలంలో పరీక్ష రాస్తున్న రెగ్యులర్ విద్యార్థులు 587 మంది, కంపార్ట్‌మెంటల్‌గా పరీక్ష రాస్తున్న 127 మంది హాజరు కావాల్సి ఉందని అధికారులు తెలిపారు. యండగండి పరీక్షా కేంద్రంలో 150 మందికి 143 మంది, ఎన్నార్పీ అగ్రహారంలో 88 మందికి 85 మంది, ఉండి ఏ కేంద్రంలో 133 మందికి 128 మంది, ఉండి బీ కేంద్రంలో 160 మందికి 159 మంది, ఉప్పులూరులో 56 మందికి 55 మంది పరీక్షకు హాజరైనట్లు అధికారులు తెలిపారు. రెగ్యులర్ విద్యార్థుల్లో 13 మంది, కంపార్ట్‌మెంటల్ విద్యార్థులు 68 మంది గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు.అన్ని పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ప్రతీ విద్యార్థిని ప్రత్యేకంగా తనిఖీ చేసిన అనంతరమే పరీక్షా కేంద్రానికి అనుమతిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

33 మంది గైర్హాజరు

ఆకివీడు: మండలంలో పదో తరగతి పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా జరిగాయి. ఈ పరీక్షలకు 33 మంది గైర్హాజరైనట్లు ఎంఈఓ ఏ.రవీంద్ర చెప్పారు. 798 మంది పరీక్షకు హాజరుకావలసి ఉండగా 765 మంది మాత్రమే హాజరయ్యారని తెలిపారు.

12 మంది గైర్హాజరు

పాలకోడేరు: మండలంలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. శుక్రవారం జరిగిన పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో గణితం పేపర్ పరీక్షకు పాలకోడేరు మండల వ్యాప్తంగా 612 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 600 మంది విద్యార్థులు మాత్రమే హాజరయ్యారు. 12 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని మండల విద్యాశాఖ అధికారి 1 పెనుమత్స వెంకట శివ నాగరాజు తెలిపారు.

గూడూరి ఉమాబాలకు అభినందనలు



సమావేశంలో మాట్లాడుతున్న డీసీఎంఎస్ చైర్మన్ వేండ్ర వెంకటస్వామి

భీమవరం(ప్రకాశం చౌక్): నర్సాపురం ఎంపీ టిక్కెట్ గూడూరి ఉమాబాలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కేటాయించడం అభినందనీయమని డీసీఎంఎస్ చైర్మన్ వేండ్ర వెంకటస్వామి అన్నారు. శుక్రవారం భీమవరంలో జరిగిన పార్టీ నాయకుల ఆత్మీయ సమావేశంలో వెంకటస్వామి మాట్లాడుతూ గూడూరి ఉమాబాల లా చదువుకొని రాజకీయాల్లోకి వచ్చి మహిళ నాయకురాలిగా పార్టీలో పనిచేస్తున్న నేపథ్యంలో ఆమెను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గుర్తించి ఎంపీ టిక్కెట్ ఇచ్చి మరోసారి ఆయన మహిళ పక్షపాతిగా నిరూపించుకున్నారన్నారు. ఆమె విజయానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ఏడు నియోజవర్గాల్లో పార్టీ తరుపున పోటీ చేస్తున్న అభ్యర్థులందరి గెలుపుకు కృషి చేయలన్నారు. ఎమ్మెల్సీ కౌరు శ్రీనివాస్ మాట్లాడుతూ గూడూరి ఉమాబాలకు ఎంపీ టిక్కెట్ కేటయించి నేపథ్యంలో అందరూ సమష్టిగా పనిచేసి ఉమాబాలను గెలిపించుకోవాలని కోరారు. కామన నాగేశ్వరరావు మాట్లాడుతూ గూడూరి ఉమాబాల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తనకు ఎంపీ సీటు కేటాయించి సాధారణ మహిళకు కూడా రాజకీయల్లో ఉన్నత పదువులకు చేరుకోవాలని గొప్ప ఆలోచన చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కాండ్రేగుల నరసింహరావు, చింతపల్లి గురుప్రసాద్, గూడూరి ఓంకార్, వీరవల్లి శ్రీనివాస్, కోడి శ్రీను, గూడూరి రాధాకృష్ణ, చెల్లబోయిన సూర్యప్రకాష్, వేండ్ర విజయదుర్గా, పిల్లి విరేశ్వరావు, కోళ్ళబాలకృష్ణ, కోమటి రాంబాబు, పాలారాధాకృష్ణ, చెల్లంకి గిరి.మల్లుల శ్రీనివాసరావు, కట్టా రవి, తంగెళ్ల బాబు, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించాలి



కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు వినతిపత్రం అందచేస్తున్న వ్యవసాయకార్మిక సంఘం నాయకులు

భీమవరం: వేసవిలో కూలీలకు ఉపాధి కల్పిస్తున్న పంట, మురుగు కాలువల పక్షాలన పనులను యధావిధిగా కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కం శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను కలసి వినతిపత్రం అందచేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రతి ఏటా మార్చి నెలలో ముమ్మరంగా పనులు జరిగేవని ఈ ఏడాది అధికారుల నిర్లక్ష్యం వల్ల పనులు సక్రమంగా గ్రామాల్లో చూపడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి ఎక్కువ రోజులు పని దినాలు కల్పించి కనీస వేతనం అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని సత్యనారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో కవురు పెద్దిరాజు, సహాయ కార్యదర్శి బళ్ళ చిన వీరభద్రరావులు ఉన్నారు.

చంద్రబాబుకు తొత్తుగా మందకృష్ణ మాదిగ

పోడూరు: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ఉద్యమం పేరుతో టీడీపీ అధినేత చంద్రబాబుకు తొత్తుగా వ్యవహరిస్తున్నారని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి దిద్దే శ్రీను ఘాటుగా విమర్శించారు. జగన్నాథపురం గ్రామంలో శనివారం ఆయ న విలేకర్లతో మాట్లాడుతూ మందకృష్ణమాదిగ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి మాదిగలంతా మద్దతు ఇవ్వాలని చెప్పడం చాలా హాస్యాస్పదంగా ఉందన్నారు. మందకృష్ణ తన స్వార్థ ప్రయోజనాల కోసం చెప్పే మాటలను ఆంధ్రప్రదేశ్‌లో మాదిగలు నమ్మర న్నారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబు మాదిగల డప్పు కొట్టి, చెప్పు కుట్టి ఎస్సీ వర్గీకరణ చేస్తామని మాదిగలకు మాట ఇచ్చారన్నారు. కానీ అధికారంలోకి వచ్చాక చంద్రబాబు మాట తప్పి మాదిగలను మోసం చేశాడన్నారు. అప్పట్లో వర్గీకరణ కోసం కురుక్షేత్ర సభ పెడితే ఆ సభను జరగనివ్వకుండా సభకు వెళ్లే ఎమ్మార్పీఎస్ కార్యకర్తలను, మాదిగ సోదరులను చంద్రబాబు లాఠీలతో కొట్టించి, అరెస్టులు చేసి, కేసులు పెట్టించి చిత్రహింసలకు గురి చేశారని దిద్దే శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. మందకృష్ణ మాదిగను ఆంధ్రాలోకి రాకుండా చంద్రబాబు అడ్డుకున్నారని గుర్తు చేశారు. అయినా మందకృష్ణ మాదిగ ఏమి ఆశించి టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి మద్దతు తెలపాలని చెబుతున్నారో? ఆయనకే తెలియాలని ఎద్దేవా చేశారు. ఓట్ల కోసం ప్రజలను నమ్మించి మోసం చేయడం చంద్రబాబు నైజమని మండిపడ్డారు.

అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నాం



పార్టీలో చేరుతున్న జనసైనికులను ఆహ్వానిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం: భీమవరం నియోజవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని మెంటేవారి తోటకు చెందిన పలువురు జనసైనికులు శుక్రవారం రాత్రి స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల, మత, రాజకీయాలకు అతీతంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో పాలన చేస్తున్నారని తెలిపారు. ప్రతి కుటుంబానికి కూడా ఆర్థిక భరోసా కల్పిస్తూ మరో ప్రక్క 25 లక్షల వరకు వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకంలో ఉచిత వైద్యాన్ని అందజేస్తున్నారన్నారు. భీమవరం నియోజకవర్గంలో రానున్న రోజుల్లో మరిన్ని బృహత్తర కార్యక్రమాలను శాశ్వత ప్రాతిపదికన చేపట్టడానికి ప్రణాళికలను తయారు చేయడం జరిగిందన్నారు. ఇటువంటి సమయంలో సంక్షేమాన్ని, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రజలంతా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి, భీమవరంలో తనకు, ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాభాలకు అండగా ఉండాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో కానూరు శ్రీను, కానూరి బాలాజీ, బొడ్డు సాయి , పెనుమాల బాలాజీ, సన్నీ, అఖిల్, బల్లం మనోహర్, పెచ్చెటి షణ్ముఖ్ తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు తోట భోగయ్య, ముత్యాల రామారావు, అంజిబాబు, కోయ మణికంఠ, చెల్లబోయిన సూర్య ప్రకాష్, చెలంకూరి వీర వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతో మంచి ఆరోగ్యం



వెంపలో అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం



ఉణుదుర్రు అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహారంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

భీమవరం అర్బన్: గర్భిణులు, బాలింతలు విధిగా పోషకాహారాన్ని తీసుకుని ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని కార్యదర్శి జి కృష్ణమోహన్ భీమవరం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కే సరళ అన్నారు. భీమవరం మండలంలోని వెంప, దిరుసుమర్రు గ్రామాల్లో అంగన్‌వాడీ సెంటర్లలో శుక్రవారం పోషకాహారంపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్రటరీ కృష్ణమోహన్, సూపర్‌వైజర్ సరళ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు పిల్లలు రక్తహీనతకు లోను కాకుండా విధిగా పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ అనిల్ కుమారి, అంగన్‌వాడీ కార్యకర్తలు దయామని కల్వరి జ్యోతిలక్ష్మి, బేబీ రాణి, మీనాక్షి కేశవలక్ష్మి, రమాదేవి, విజయలక్ష్మి, లక్ష్మి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విధిగా పోషకాహారాన్ని తీసుకోవాలి

ఉండి: తల్లీబిడ్డ క్షేమంగా ఉండాలంటే తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలని సీడీపీఓ వాణీవిజయరత్నం అన్నారు. శుక్రవారం మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ చిన్న నిర్లక్ష్యం తల్లీబిడ్డ జీవితాంతం ఇబ్బందులు కలిగిస్తుందన్నారు. గర్భిణులు అన్ని జాగ్రత్తలు పాటిస్తూ తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాల్లో సూపర్‌వైజర్లు వీ నిర్మల, కేవీ నాగలక్ష్మీ, వీఆర్వో అప్పలాచార్యులు, కార్యకర్తలు కే శాంతకుమారీ, బీ మేరీ, ఎలిజబెత్‌రాణీ, కుసుమ, సుబ్బలక్ష్మీ, సుజాతరాణి, ఎస్ వీవీ లక్ష్మీ, కే సుబ్బలక్ష్మీ, టీ పెదబేబీ, అరుణకుమారి, హెచ్ఎం సీహెచ్ విజయకుమార్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ఓటుహక్కును వినియోగించుకోండి

వీరవాసరం: ఎన్నికల బందోబస్తుపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని భీమవరం రూరల్ సీఐ వై.సత్య కిషోర్ తెలిపారు. అండలూరు, తోలేరు, బీ.జి. పాలెంలో 67 మంది సీఐఎస్ఎఫ్ సిబ్బంది తో కలిసి శుక్రవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరవాసరం పాలిటెక్నిక్ కళాశాలకు ప్రత్యేక సీఐఎస్ఎఫ్ బృందాలు వచ్చాయని తెలిపారు. ఓటర్లు నిర్భయంగా ఓటును వినియోగించుకోవాలని కోరారు. అనంతరం సిబ్బందితో కలిసి కవాతు నిర్వహించారు. ఎన్నికలు ముగింపు వరకు ఈ సిబ్బంది ఇక్కడే ఉంటారని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

ఎస్సీ నాయకుల గృహ నిర్బంధం

పాలకొల్లు అర్బన్/పాలకొల్లు సెంట్రల్: మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నల్లి రాజేష్‌ను శుక్రవారం పాలకొల్లు సర్కిల్ పోలీసులు గృహ నిర్బంధం చేశారు. సోషల్ మీడియాలో అంబేడ్కర్‌ను అవమానించిన వ్యక్తిని అరెస్ట్ చేయాలని పెనుగొండ పోలీస్‌స్టేషన్ వద్ద ఆందోళన చేపట్టిన 20 మంది దళిత యువకులను గురువారం రాత్రి అదుపులోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో నల్లి రాజేష్‌ను ముందస్తు చర్యల్లో భాగంగా గృహ నిర్బంధం చేశారు. యలమంచిలి, పాలకొల్లు రూరల్ ఎస్సైలు కె శివన్నారాయణ, డి హరిహకృష్ణ, సర్కిల్ పోలీసులు పాలకొల్లులోని రాజేష్ గృహం వద్ద పహరా కాశారు. అలాగే పట్టణంలో ఎస్సీ నాయకుడు, వైఎస్సార్ సీపీ పట్టణ యువజన నాయకుడు మానుకొండ శ్రీనుబాబును పోలీసులు గృహ నిర్బంధం చేశారు.

వైభవంగా ఉమా వైద్యనాథేశ్వరస్వామి కల్యాణం

యలమంచిలి: మండలంలోని పెనుమర్రులోఉన్న శ్రీ ఉమా వైద్యనాథేశ్వర స్వామి కల్యాణోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. యాజ్ఞిక బ్రహ్మ బాదంపూడి చిరంజీవిశర్మ బ్రహ్మత్వంలో ఆలయ అర్చకులు బాదంపూడి వరప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో గురువారం రాత్రి దేవేరుల కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయ నిర్మాత పాత్తూరి సోమరాజు, వెంకట సుబ్బలక్ష్మి దంపతు లు పీటలపై కూర్చుని ఈ కల్యాణం నిర్వహించారు. శుక్రవారం ఉదయం స్వామి వారికి అభిషేకం, అమ్మవారికి కుంకుమ పూజలు, సాయంత్రం విశేష పంచదారాభిషేకం, రాత్రి శ్రీ వీరభద్ర భజన సమాజం వారితో భజన కార్యక్రమం నిర్వహించారు. శనివారం రథోత్సవం, సదస్యము ఆదివారం జ్యోతి లింగార్చ న, సోమవారం గ్రామ బలిహరణ, త్రిశూల స్నానం, వసంతోత్సవం, పుష్పోత్స వం నిర్వహిస్తామని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్‌సతీష్‌కుమార్ తెలిపారు.

బస్సు యాత్రకు దళిత సంఘాల మద్దతు



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర క్రైస్తవ సంఘాల కన్వీనర్ శాంతారావు, గంట సుందర్ కుమార్

భీమవరం అర్బన్: ఈనెల 27న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్ఛాపురం నుంచి కుప్పం వరకు తలపెట్టే ఎన్నికల ప్రచార బస్సు యాత్రకు దళిత సంఘాలు పూర్తి మద్దతు తెలియజేస్తున్నామని రాష్ట్ర క్రైస్తవ సంఘాల కన్వీనర్ గూడపాటి శాంతారావు, దళిత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గంటా సుందర్‌కుమార్ అన్నారు. భీమవరం మండలంలోని దిరుసుమర్రు గ్రామంలో దళిత ఐక్యవేదిక మండల శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గోడపాటి శాంతారావు , గంటా సుందర్ కుమార్ మాట్లాడుతూ బస్సు యాత్రను దళిత క్రైస్తవ సంఘాలు విజయవంతం చేయాలని కోరారు. గత ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారని గుర్తు చేశారు. ఈ సమావేశంలో టి.తామస్ తుళ్లూరు చంటి, కె.కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.